క్లుప్తంగా

ఆర్థికసాయం



దేవరుప్పుల: ధర్మాపురానికి చెందిన ఆటోడ్రైవర్ మంద అశోక్ ప్రమాదానికి గురై చేయ్యి కోల్పోయారు. కాగా, 2007–08 బ్యాచ్ టెన్త్ పూర్వ విద్యార్థులు స్నేహితుడికి రూ. 18 వేల సాయం సోమవారం అందించారు. బాల్యమిత్రులు రుద్రోజు ప్రదీప్, రమ, బోడ యాకన్న, రాణి, వెంకన్న స్వరూప, శిరీషా, నవీన్, రేణుక, రాజు, మంజుల, శోభ, మమత, లలిత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి..

మండల కేంద్రంలో సీనియర్ హమాలీ చిట్టవేణి వీరయ్య మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి సోమవారం హమాలీ సంఘం ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. గొడిశాల మల్లేష్, కారుపోతుల శ్రీనివాస్, గొడిశాల శ్రీనివాస్, మన్నూరు రాములు తదితరులు ఉన్నారు.

స్నేహితురాలికి..



పాలకుర్తి టౌన్: తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలు గాదెపాక రేణుక భర్త గుండెపోటుతో మృతి చెందగా 2004–2005 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆమె కుటుంబాన్ని పరామర్శించి రూ.20 సాయం సోమవారం అందజేశారు. రాపాక అనిల్, నరేందర్, కిరణ్, నసీరుద్దీన్, భద్రి, కుమార్, గజేందర్, ఆంజనేయులు, సరిత, స్వప్న పాల్గొన్నారు.

టోల్‌గేట్ రోడ్డు సమస్యను పరిష్కరించాలి

దేవరుప్పుల: జనగామ–సూర్యాపేట రహదారిలో మండల పరిధి టోల్‌గేట్ రోడ్డు సమస్యను సత్వరమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రాత్రి సింగరాజుపల్లి టోల్‌గేట్ ఏరియాలో సీపీఎం మండల కార్యదర్శి ఇంటి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇంటి వెంకట్‌రెడ్డి, పయ్యావుల భిక్షపతి, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి చాంపియన్ షిప్, గోల్డ్‌మెడల్ సాధించినట్లు రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నె రాజేంద్రం సోమవారం తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో తమ్మడపల్లి (జి) ఉన్నత పాఠశాలకు చెందిన రాపర్తి సాత్విక్, సంజయ్‌కుమార్‌తో పాటు జఫర్‌గఢ్ సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని హర్షిత ప్రియ పాల్గొన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన హర్షిత ప్రియ గోల్డ్‌మెడల్ సాధించడంతో పాటు చాంపియన్ షిప్ గెలుపొందింది. హర్షిత ప్రియతో పాటు తమ్మడపల్లి (జి) ఉన్నత పాఠశాలకు చెందిన రాపర్తి సాత్విక్, సంజయ్‌కుమార్ అండర్ 14 విభాగంలో గోల్‌మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. కాగా విద్యార్థులతో పాటు మాస్టర్ అన్నెపు రాజేందర్‌కు హెచ్‌ఎం సీతారామయ్య, ప్రిన్సిపాల్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పరామర్శ

పాలకుర్తి: రాఘవాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తండ్రి రాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, సోమవారం యువజన సంఘం రాష్ట్ర నాయకుడు రాజేష్ నాయక్ గ్రామానికి చేరుకుని రాంరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలు, లకావత్ సురేష్ నాయక్, దొంతమల్ల గణేష్‌లు ఉన్నారు.

ఏసీని కలిసిన రైస్ మిల్లర్లు



జనగామ: జిల్లా రెవెన్యూ విభాగం అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బెన్షాలోమ్‌ను సోమవారం రైస్ మిల్లర్లు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్, కార్యదర్శి గాదె శ్రీనివాస్, కోశాధికారి మర్యాల లక్ష్మీనారాయ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

గుంతల రోడ్డుతో అవస్థలు

● పట్టించుకోని అధికారులు



గుంతలమయమైన లక్ష్మాపూర్- బోనకొల్లూర్ రోడ్డు



బురదమయంగా ఉన్న బోనకొల్లూర్ రోడ్డు

బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి, బోనకొల్లూర్, లక్ష్మాపూర్ గ్రామాల రోడ్డు గుంతలమయంగా మారడంతో ఆర్టీసీ బస్సు సర్వీసు నడవడం లేదు. గ్రామాలకు బీటీ రోడ్డు లేకపోవడం ప్రజలకు శాపంగా మారింది. వర్షాలకు మట్టి రోడ్లపై పెద్దపెద్ద గుంతలు పడటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. జనగామ–చేర్యాల వయా బండనాగారం గ్రామం మీదుగా వెళ్లే బస్సు గుంతలతో వెళ్లడం లేదు. బస్సు కేసిరెడ్డిపల్లి గ్రామానికి మాత్రం కొడవటూర్ నుంచి వెళ్లి తిరిగి వస్తుంది. ఆ గ్రామాలకు ప్రైవేటు పాఠశాలలకు బస్సులు, ఆటోలు కూడా వెళ్లడం లేదు. దీంతో ప్రజలు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బీటీ రోడ్డు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బీటీ రోడ్డు మంజూరు చేయాలి



బండనాగారం నుంచి లక్ష్మాపూర్, బోనకొల్లూర్, కేసిరెడ్డిపల్లి గ్రామాలకు ఉన్న మట్టి రోడ్డు స్థానంలో బీటీ రోడ్డును మంజూరు చేయాలి. వర్షాలు కురుస్తే మట్టి రోడ్లు బురదమయంగా మారుతుండడంతో ప్రయాణం చాలా ఇబ్బందిగా మారుతోంది. నాయకులు హామీలు ఇవ్వడమే తప్ప ఆచరణలో మాత్రం విఫలమైతున్నారు.

– నూకల నర్సిరెడ్డి, లక్ష్మాపూర్

అదుపు తప్పి పడుతున్నారు



బోనకొల్లూర్ నుంచి కేసిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చే రోడ్డు మొత్తం బురదమయంగా మారింది. వాహనదారులు బురదలో అదుపు తప్పి కింద పడుతున్నారు. వాహనదారులు చుట్టు తిరిగి వేరే గ్రామాల మీదుగా వెళ్తున్నాయి. సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదు.

నర్ర కర్ణాకర్‌రెడ్డి, కేసిరెడ్డిపల్లి

విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం లేదు



బోనకొల్లూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సుతో పాటు ప్రైవేట్ పాఠశాలల బస్సులు కూడా రావడం లేదు. దీంతో పాఠశాలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. అధికారులు చొరవ తీసుకుని మట్టి రోడ్డుపై మొరం పోసి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి.

– మీస శ్రీనివాస్, బోనకొల్లూర్

బీపీ మండల్‌కు ఘన నివాళి



పాలకుర్తి టౌన్: నివాళులర్పిస్తున్న యాదవ సంఘం నాయకులు

పాలకుర్తి టౌన్: ఓబీసీల రిజర్వేషన్ల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడు, ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వర ప్రసాద్ మండల్ యాదవ్ అని యాదవ సంఘం మండల అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సంఘీ వెంకన్న యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా బీపీ మండల్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్రె వెంకన్న, బైకాని ఐలేష్, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, కమ్మగాని నాగన్న, మొలుగూరి యాకయ్య పాల్గొన్నారు.

జనగామ రూరల్: పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం బీపీ మండల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. మ్యాక సతీష్ యాదవ్, బైరగోని యాదగిరి, వరాల రమేష్ యాదవ్, రెడ్డబోయిన రాజు, సింగారి ప్రశాంత్ యాదవ్, పగడాల నర్సయ్య, కస భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సూచనల మేరకు ప్రణాళికయుతంగా కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని స్థానిక ఎస్సై పిట్ట రాజేష్ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని భాగల్లు జెడ్పీఎస్ఎస్‌కు చెందిన నిరుపేద కుటుంబాల నుంచి చదువులో ఉత్తమ ప్రతిభ చాటుతున్న ఏడుగురు పదో తరగతి విద్యార్థులకు బయోస్టాట్ ఇండియా లిమిటెడ్ కంపెనీ తరఫున ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందించారు. ఈ మేరకు ఎంఈఓ కొమురయ్య అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడారు. సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

లింగాలఘణపురం: మండలంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ కోరారు. ఈ మేరకు తహసీల్దార్ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడికల్ నుంచి క్లాం రోడ్డును డబుల్ రోడ్డు చేయాలని, అన్ని చెరువులను గోదావరి జలాలతో నింపాలని, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాలు, జిల్లా కార్యదర్శి వెంకటేశ్, నాగరాజు, సంపత్, సందీప్,గణేష్, శ్రీనివాసు, సాగర్, కృష్ణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు: మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్‌యాదవ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్, తోకల సంపత్‌రెడ్డి, మధునాయక్, జక్కుల లింగయ్య, వెలిశాల శ్రీనివాస్, జోగులు, ఊరడి రాజు, రజనీకర్, అనిల్ పాల్గొన్నారు.

ఎన్నిక



అనిల్

జనగామ: ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కుర్నాల అనిల్ కుమార్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాముని రాము, గోలి చంద్రప్రకాష్, లింగమూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, వెంకటేశ్వర్లు, దేవేందర్, అబ్దుల్లా పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలి

దేవరుప్పుల: మండలంలో నెలకొన్న అపరిష్కృత ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఆడెపు ఆండాళ్‌కు అందజేశారు. దుబ్బ రాజశేఖర్, రాజోజు నరసింహాచారి, కాసాని సత్తయ్య, భాస్కర్, పెదగోని రాజు, గోలి పెద్ద ఉప్పల్‌రెడ్డి, సంగీ రాజు, తిరుపతి నాయక్, సత్తిరెడ్డి, అన్వేష్, శ్రీను నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

వెంకటరాజయ్య మృతి తీరని లోటు



జనగామ: జిల్లాకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య అకస్మిక మృతి సాహిత్య, సామాజిక, రాజకీయరంగాలకు తీరని లోటని జిల్లా కవులు, కళాకారుల ఐక్యవేదిక సంఘ ప్రతినిధులు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో వెంకట రాజయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వ రాచారి, లగిశెట్టి ప్రభాకర్ రెడ్డి రత్నాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

పాలకుర్తి టౌన్: పర్యావరణ పరిక్షణకు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని ఎంఈఓ పోతుగంటి నర్సయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, సుధా టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను తయారు చేసి ఉతచితంగా పంపిణీ చేశారు. ఈ సందరన్భంగా ఎంఈఓ మాట్లాడారు. కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ రాపాక విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాల్లో డీజే నిషేధం

పాలకుర్తి టౌన్: పాలకుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో డీజేలు నిషేధించినట్లు ఎస్సై దూలం పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో డీజే, సౌండ్ సిస్టమ్, ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో డీజేలు వాడకూడదని హెచ్చరించారు.

ఫిర్యాదు

స్టేషన్‌ఘన్‌పూర్: తమ స్థలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకుంటుండగా కొందరు ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుడు సింగపురం వెంకటయ్య స్థానిక పోలీసు స్టేషన్‌లో, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సదరు స్థలం వద్ద ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు.

ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలి



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

జఫర్‌గఢ్: విద్యార్థులు నిరంతర శ్రమ, పట్టుదలతో రాణించి ఉత్తమ క్రీడాకరులుగా ఎదగాలని హెచ్‌ఎం ఎండీ పర్వేజ్ అన్నారు. మండలంలోని కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు చెవనబోయిన పూజశ్రీ, సుతారి రిషితను ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానించారు. కాగా, విద్యార్థులు క్రీడల్లో రాణించేలా కృషి చేసిన పీడీ సాయికుమార్, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గాదెపాక అయోధ్య, కోశాధికారి కాటం రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సనాతన ధర్మంతోనే మహిళల పరిరక్షణ



విద్యార్థులతో మాట్లాడుతున్న మోహన్‌కృష్ణ

కొడకండ్ల: సనాతన ధర్మంతోనే మహిళల పరిరక్షణ సాధ్యమని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి డాక్టర్ మోహన్ కృష్ణ భార్గవ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లవ్ జీహాద్‌కి హిందూ అమ్మాయిలను ప్రోద్బలం చేస్తున్న సమాచారం తెలుసుకుని ఆయన కళాశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల విద్యార్థులతో లవ్ జీహాద్, ఉమెన్ ట్రాఫికింగ్ వంటి అనేక విషయాలు చర్చించడంతో పాటు, మన ధర్మం గొప్పతనాన్ని, సనాతన ధర్మంలో స్త్రీల ఉన్నత స్థానాన్ని వివరించారు. విశ్వ హిందూ పరిషత్ నాయకులు చిలువేరు హర్షవర్ధన్, విశ్వాస్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి

బచ్చన్నపేట: కొడవటూర్ కమాన్ నుంచి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వరకు ఉన్న గుంతల రోడ్డుకు మరమ్మతు చేసి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం కొడవటూర్ కమాన్ నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి తహసీల్దార్ రామానుజాచారికి వినతిపత్రం అందజేశారు. సుంచు విజేందర్, వెంకటేష్, రవీందర్‌రెడ్డి, ఎల్లయ్య, రాజు, నర్సింహులు, రాములు, ఈదమ్మ, లక్ష్మి, కల్పన, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రేషన్‌డీలర్లు

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర వ్యాప్తంగా రేషన్‌డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఐత వీరేశం, రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు గట్టు మొగిలిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగపురం మోహన్ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు, ఆర్డీఓ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో రేషన్‌డీలర్లు చింత శ్రీను, నలిమెల ఎల్లయ్య, ఎస్.రమణాచారి, కోల శ్రీనివాస్, గంగారపు సురేందర్, ప్రతాపగిరి శశికళకొమురయ్య, ఐత సంతోష్, మాదారపు పద్మసందీప్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రగతిలో రోహిత్‌సింగ్ పాత్ర ఎనలేనిది

● కలెక్టర్ రిజ్వాన్ బాషా



రోహిత్ సింగ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్, అధికారులు

జనగామ రూరల్: జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ కృషి ఎనలేనిదని కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రశంసించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో బదిలీపై వెళ్తున్న రోహిత్ సింగ్‌కు ఆత్మీయ వీడ్కోలు, అదే విధంగా నూతనంగా అదనపు కలెక్టర్‌గా నియమితులైన బెన్షా లోమ్‌కు అభినందన సభను టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అనంతరం రోహిత్ సింగ్ మాట్లాడుతూ చైతన్య వంతమైన జనగామ జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఉద్యోగులు రోహిత్ సింగ్‌ను శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

జనగామ: జిలా రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా పని చేసి, బదిలీపై వెళ్తున్న రోహిత్‌సింగ్‌ను సోమవారం కలెక్టరేట్‌లో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. రెవెన్యూ అడిషనల్ కలెక్టర్‌గా జిల్లాలో ప్రజలకు సమర్థవంతంగా సేవలందించి ప్రజల మెప్పు పొందారన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, ఉత్కనూరు ఉపేందర్, బోడ నరేందర్, అజహరొద్దీన్, నరసింహులు, కళ్యాణి, చారి ఉన్నారు.

ఎన్నికల హామీని నెరవేర్చాలి



మాట్లాడుతున్న రవీందర్‌మాదిగ

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మండల ఇన్‌చార్జ్ సందెన రవీందర్‌మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం కోమళ్లలో దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం పెన్షన్ దారులతో వీహెచ్‌పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాల్నె వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండా రాధిక, సహాయ కార్యదర్శిగా మంద వెంకటస్వామి, కార్యదర్శిగా మహిపాల్‌రెడ్డి ఎన్నికయ్యారు.

మండల సమగ్రాభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నాయకులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: కొడకండ్ల మండల సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో పార్టీ బలోపేతం, మండల అభివృద్ధిపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, మధుసూదన్, యాకయ్య, నాగరాజు, వెంకన్న, మనోహర్, సతీష్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించడమే ధ్యేయం

జనగామ రూరల్: రైతులకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ అన్నారు. సోమవారం బొమ్మకుర్ రిజర్వాయర్ నుంచి జనగామ మండలంలోని గ్రామాలకు కాల్వల ద్వారా వచ్చే సాగు నీటిని ఆయన పరిశీలించారు. నీటిని వృథా చేయకుండా చూడాలని రైతులను కోరారు. ఇరిగేషన్ శాఖ ఏఈ రాజు, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హుండీ లెక్కింపు వాయిదా

పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈనెల 26వ తేదీ(మంగళవారం)న నిర్వహించాల్సిన హుండీ లెక్కింపును అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి హుండీ లెక్కింపు నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని ఈఓ తెలిపారు.

స్క్రాప్ దుకాణాన్ని తరలించాలి

బచ్చన్నపేట: మండల కేంద్రంలో జనవాసాల మధ్య ఉన్న స్క్రాప్ దుకాణాన్ని వేరే చోటికి తరలించాలని మండల ఈఓ అనిల్‌రాజ్ అన్నారు. ఈ మేరకు సోమవారం దుకాణ యజమాని జమాలొద్దీన్‌కు నోటీసు అందిదజేశారు.

ఆర్థికసాయం



బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుడు ఇమ్మడి జితేందర్‌రెడ్డి రూ.30 వేల సాయం సోమవారం అందించారు. ప్రభాకర్, లక్ష్మయ్య, చెన్నయ్య, దుర్గాప్రసాద్, మహేష్, భిక్షపతి, సిద్ధులు, పర్షయ్య పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలతోనే సీపీఎం బలోపేతం

జఫర్‌గఢ్: ప్రజా ఉద్యమాలతోనే సీపీఎం బలోపేతం అవుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు కోరారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సుధాకర్, రాపర్తి సోమయ్య, ఎండీ షబానా, గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో వనపర్తి విద్యార్థులకు పతకాలు

లింగాలఘణపురం: వనపర్తి ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు కాలే మౌనిక వెండి, రజత, ఆసర్ల తేజశ్రీ రజత పథకాలు సాధించినట్లు ఎంఈఓ విష్ణుమూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మౌనిక 60 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్‌లో, తేజశ్రీ 600 మీటర్ల పరుగు పందెంలో 16 ఏళ్ల విభాగంలో పతకాలు సాధించినట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పూజారి కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

క్రీడోత్సవాల్లో వావివాల మహిళల ప్రతిభ

పాలకుర్తి: వావిలాలకు చెందిన మహిళలకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈషా రెజ్యూవెన్షన్ ట్రోఫీ–2025లో ప్రతిభ కనబరిచారు. పోటీల్లో పాల్గొన్న వారు బహుమతులను గెలుపొందారు.

కల్వర్టు వద్ద మరమ్మతులు

దేవరుప్పుల: మండలంలోని కడవెండి–సీతారాంపురం మధ్య కొనసాగుతున్న రోడ్డు నిర్మాణం నేపథ్యంలో అసౌకర్యంగా ఉన్న కల్వర్టు వద్ద సంబంధిత అధికారులు మరమ్మతులు పనులు చేపట్టారు. కడవెండి రోడ్డు బురదమయం అనే శీర్షికన రోడ్డు సమస్యపై ప్రచురితమైన కథనానికి ఆ శాఖ అధికారులు స్పందించారు. కాంట్రాక్టర్‌తో గుంతల్లో కంకర పోయించి చదును చేశారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా నిర్మించాలి

బచ్చన్నపేట: ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించాలని ఎంపీడీఓ వెంకటమల్లికార్జున్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు.

యూరియా కొరత లేదు

జఫర్‌గఢ్: మండలంలోని యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందొద్దని తహసల్దార్ రాజేష్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎరువుల షాపులను ఏఓ కరుణాకర్‌రెడ్డితో కలిసి తహసీల్దార్ సోమవారం తనిఖీ చేశారు. ఆర్ఐలు రాంబాబు, దేవేందర్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

రఘునాథపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన నవభారతి మండల సమాఖ్య 16వ మహసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అడిషనల్ డీఆర్డీఓ నూరొద్దిన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, సీసీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జనగామ రూరల్: పట్టణంలో పేరుకపోయిన ప్రజా సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకడు దేవర ఎల్లయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణ అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తోకల హరీష్, పెద్ద జగదీష్, బింగి రమేష్, భాస్కర్, రఫ్తర్ సింగ్, గొల్లూరు చందు, కాసుల శ్రీను పాల్గొన్నారు.

లింగాకర్షక బుట్టల పంపిణీ



పాలకుర్తి: పత్తిపంటలో గులాబీ పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలను వాడాలని మారి స్వచ్ఛంద సంస్థ మేనేజర్ వెంకటేశ్వర్లు, జీఎల్ఓ ఆఫీసర్ రిచా అన్నారు. సోమవారం మండలంలోని ముత్తారంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు పత్తిపంటలో గులబీ పురుగు నివారణపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు లింగాకర్షక బుట్టలను పంపిణీ చేశారు.

అట్రాసిటీ కేసు నమోదు

రఘునాథపల్లి: రామరాయనిబంగ్లా గ్రామానికి చెందిన మద్దెల యాదగిరిని కులం పేరుతో దూషించిన మెరుగు మహేష్‌పై అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ సోమవారం తెలిపారు. నూతన ఇంటి నిర్మాణం చేపట్టిన మహేష్ సీసీ రోడ్డు కంటెఎత్తులో మట్టి పోయడంతో వర్షపు నీరు మాలమాదిగ ఇళ్ల ముందుకు వెళ్తుండేవి. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి బాధితులు ఫిర్యాదు చేయడంతో సిబ్బందితో మట్టి తొలగించారు. ఈ నెల 22న రాత్రి మహేష్ నా ఇంటి ముందు మట్టి తీస్తారా అంటూ కులం పేరుతో దూషించాడు. దీంతో యాదగిరి ఫిర్యాదు మేరకు మహేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.